RNI-TELTEL/2017/72695

# శుభ తెలంగాణ

17 అక్టోబర్ 2022

సోమవారం | మేడ్చల్

ఎడిటర్: ఎన్ సీ శేఖర్

సంపుటి : 5, సంచిక :229

వెల: 4 రూ/.

Website: www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.


## ప్రతీక్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాబ్ మేళా..18 వేల ఉద్యోగాలు



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ చైర్మన్, భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట రెడ్డి ఆధ్వర్యంలో.. హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీలో నిన్న, ఇవాళ జాబ్ మేళా జరిగింది. రెండురోజుల్లో 60వేల మందికి పైగా నిరుద్యోగులు తరలివచ్చారు. 18వేల మంది ఉద్యోగాలు సాధించారు. ఓయూ బీటెక్ విద్యార్థికి.. ఫ్యాక్ట్ సెట్ అనే కంపెనీ 9 లక్షల ప్యాకేజ్ ఆఫర్ చేసింది. కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ఏర్పాటుచేసిన జాబ్ మేళాకు.. ఓయూ వైస్ చాన్సలర్ రవీందర్ హాజరయ్యారు. కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ సేవలను కొనియాడారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో అవకాశాలు అందిపుచ్చుకోవాలంటే.. విద్యార్థులు నైపుణ్యాలను మెరుగుపర్చుకోవాలని వీసీ రవిందర్ సూచించారు . నిరుద్యోగాన్ని తగ్గించేందుకు కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా ఉద్యోగాలు

వివరాలు 2లో..

## ప్రచారంలో ఒకరికొకరు ఎదురుపడ్డ రాజగోపాల్ రెడ్డి, కేఏ పాల్



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** మునుగోడు నియోజకవర్గం చండూర్ లో ప్రచారం చేస్తున్న బీజేపీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ ఎదురుపడ్డారు. రాజగోపాల్ రెడ్డిని కేఏ పాల్ ఆలింగనం చేసుకున్నారు. ఈ సమయంలో రాజగోపాల్ రెడ్డి అనుచరులు జై బీజేపీ అంటూ నినాదాలు చేశారు. దీనికి సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. నవంబర్ మూడున జరగనున్న మునుగోడు ఉపఎన్నికను అన్ని పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు జోరుగా ప్రచారాలు చేస్తున్నాయి. టీఆర్ఎస్ నుంచి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ నుంచి పాల్వాయి స్రవంతి, బీజేపీ నుంచి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి,

వివరాలు 2లో..

# మోసం బీజేపీ నైజం..

### కన్నతల్లికి అన్నంపెట్టనోడు పినతల్లికి బంగారు గాజులు చేయిస్తాడా: మంత్రి హరీశ్ రావు

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** కన్నతల్లికి అన్నంపెట్టనోడు పినతల్లికి బంగారు గాజులు చేయిస్తానన్నట్లుగా బీజేపీ నేతల తీరు ఉన్నదని మంత్రి హరీశ్ రావు అన్నారు. ప్రధాని సొంత రాష్ట్రంలోనే రూ.750 పెన్షన్ ఇస్తున్నారు. మునుగోడులో మాత్రం రూ.3 వేల పింఛన్ ఇస్తారా అని ప్రశ్నించారు. ఇంతకంటే మోసం, దగా మరొకటి ఉండదని చెప్పారు. తెలంగాణ భవన్‌లో పార్టీ నేతలతో కలిసి మంత్రి హరీశ్ రావు మీడియాతో మాట్లాడారు. బీజేపీవన్నీ జుమ్లా మాటలని ఆగ్రహం వ్యక్తంచేశారు. నల్లచట్టాలు తెచ్చి ప్రధాని మోదీ రైతుల ఉసురుసోసుకున్నాడని విమర్శించారు. 750 మంది రైతులను పొట్టనపెట్టుకున్న మోదీ.. చివరకు రైతులకు క్షమాపణలు చెప్పాల్సి వచ్చిందన్నారు. రైతులకు ఇచ్చిన హామీలను ఏడాదైనా అమలు చేయలేదన్నారు. దుబ్బాక ఉపఎన్నిక సమయంలో రూ.3 వేల పింఛన్ ఇస్తామన్నారని, జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ ఏమయ్యాయని మంత్రి హరీశ్ రావు బీజేపీ నాయకులను నిలదీశారు. ఆ పార్టీ దివాలాకోరు రాజకీయాలు చేస్తున్నదని విమర్శించారు. చిత్తశుద్ధి ఉంటే బీజేపీ పాలిత రాష్ట్రాల్లో రూ.3 వేల పెన్షన్లు ఇవ్వాలని డిమాండ్



చేశారు. వారివి అమలుకాని హామీలు, అబద్ధపు ప్రచారాలని ఆగ్రహం వ్యక్తంచేశారు.రాష్ట్రం ఏర్పడేనాటికి రూ.2 వందలుగా ఉన్న పెన్షన్‌ను రూ.2016కు పెంచామని తెలిపారు. డయాలసిస్, బీడీ, గీత, నేత కార్మికులకు పింఛన్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని చెప్పారు. మోసపోవడానికి మునుగోడు ప్రజలు అమాయకులు కాదని, చైతన్యవంతులన్నారు. మోసం చేయడం బీజేపీ నైజమని ఆ పార్టీ నేతలే చెప్పారన్నారు. ఆ పార్టీ మోసాలు ఒక్క ఓటు రెండు రాష్ట్రాల నుంచి మొదలయ్యాయని విమర్శించారు.తెలంగాణ ఏర్పాటు ప్రక్రియనే అవమానించిన పార్టీ బీజేపీ అని ఆగ్రహం వ్యక్తంచేశారు. తల్లిని చంపి బిడ్డను బతికించారని మోదీ అన్నారని గుర్తుచేశారు. రాష్ట్రం ఏర్పడిన తొలినాళ్లలోనే తెలంగాణకు చెందిన ఏడు మండలాలను బలవంతంగా ఏపీలో కలిపిందన్నారు. కృష్ణా

వివరాలు 2లో..

## నేడు రైతుల ఖాతాల్లోకి పీఎం కిసాన్ డబ్బులు



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** రైతులకు కేంద్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. నేడు (అక్టోబర్ 17) ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి 12వ విడత డబ్బులను రైతుల ఖాతల్లో జమ చేయనుంది. 12 కోట్ల మంది రైతులకు ఒక్కొక్కరికి రూ.2000 చొప్పున మొత్తం రూ.16,000 కోట్లను బదిలీ చేసేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. నేడు ఉదయం 11గంటలకు పీఎం కిసాన్ సమ్మాన్ నిధిని ప్రధాని రిలీజ్ చేయనున్నారు. చిన్న, సన్నకారు రైతులకు ఆర్థికంగా సహకారం అందించేందుకు కేంద్ర ప్రభుత్వం 2018 సంవత్సరంలో పీఎం కిసాన్ నిధి యోజన పథకాన్ని అమల్లోకి తెచ్చింది. ఆరు వేల రూపాయలను మొత్తం మూడు విడతల్లో రైతులకు అందిస్తుంది. ఇప్పటివరకు 11 విడతలుగా రూ . 2 వేల చొప్పున రైతుల ఖాతల్లో జమయ్యాయి. 11 వ విడతను 2022 మే నెలలో ప్రధాని మోడీ విడుదల చేశారు. 10 కోట్లకు పైగా లబ్ధిదారులైన రైతు కుటుంబాలకు రూ. 21,000 కోట్ల మొత్తాన్ని బదిలీ చేశారు.

## హైదరాబాద్?లో ఒడిశా ఇన్వెస్టర్స్ మీట్..పాల్గొననున్న సీఎం



**హైదరాబాద్(శుభ తెలంగాణ):**ఒడిశా సీఎం నవీన్ పట్నాయక్ రెండు రోజుల పర్యటన కోసం హైదరాబాద్?కు వచ్చారు. బేగంపేట్ ఎయిర్ పోర్టులో ప్రభుత్వం తరపున మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ స్వాగతం పలికారు. రేపు హైదరాబాద్ లో జరిగే ఒడిశా ఇన్వెస్టర్స్ మీట్ కార్యక్రమంలో పాల్గొనున్నారు. ఇన్వెస్టర్స్ మీట్?లో ఐటీ సెక్టార్?లో పెట్టుబడులపై ఫోకస్ పెడతామని ఒడిశా సీఎంఓ ట్వీట్ చేసింది.ఐటీ, విద్యుత్తు, చేనేత, మైనింగ్, మిషనరీ, ఉక్కు, అల్యూమినియం, ఎంఎస్ఎంఈ రంగాల్లో పెట్టుబడులపై సీఎం చర్చిస్తారని ఒడిశా మంత్రి ప్రతాప్ తెలిపారు. రాష్ట్రంలోని, ఖనిజ సంపదల నిల్వలు, నిర్మాణాలు చేసేవారికి ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలు వివరిస్తారన్నారు. నవంబరు 30 నుంచి డిసెంబరు 4 వరకు భువనేశ్వర్‌లో ఏర్పాటయ్యే 5 రోజుల మేకిన్ ఒడిశా సదస్సులో పాల్గొనాలని పెట్టుబడిదారులను ఆహ్వానిస్తారని చెప్పారు. మేకిన్ ఒడిశా సదస్సు తర్వాత పారిశ్రామిక రంగం పరుగులు తీస్తుందని వివరించారు.

## మునుగోడులో కిషన్ రెడ్డి జోరుగా ప్రచారం



**హైదరాబాద్(శుభ తెలంగాణ):**రాష్ట్రంలో కల్వకుంట్ల ఫ్యామిలీ పెత్తనం లేకుండా చేయాలంటే మునుగోడు బీజేపీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సూచించారు. ప్రజల సొమ్ముతో సీఎం కేసీఆర్ సొంతంగా విమానం కొనుగోలు చేసే స్థాయికి చేరుకున్నారంటే రాష్ట్రంలో అవినీతి ఏ స్థాయిలో జరిగిందో అర్థం చేసుకోవచ్చు అన్నారు. కేసీఆర్ కుటుంబం భూ కుంభకోణాలు,ఇసుక,లిక్కర్ వంటి స్కామ్ లు చేస్తూ ప్రజా ధనాన్ని దోచుకుంటున్నారని ఆరోపించారు. రాష్ట్రాభివృద్ధి బీజేపీతోనే సాధ్యమవుతుందన్నారు.

దేశ ప్రజలకు ఉచిత కరోనా వ్యాక్సినేషన్ ద్వారా కోట్లాది మంది ప్రాణాలను కాపాడిన ఘనత ప్రధాని మోడీకే దక్కుతుందని కిషన్ రెడ్డి తెలిపారు. గ్రామ పంచాయితీల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన డబ్బులతోనే గ్రామాలలో అభివృద్ధి జరుగుతుందన్నారు. మంత్రి కేటీఆర్ మునుగోడును దత్తత తీసుకుంటానని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఇన్నిరోజులు గుర్తుకురాని మునుగోడును ఉపఎన్నికలు వస్తేనే గుర్తుకు వస్తాయా అని ప్రశ్నించారు. నల్లగొండ జిల్లా మునుగోడు నియోజకవర్గంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. కిష్టాపురంలో కేంద్ర మంత్రికి గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. ప్రచారంలో చొప్పదండి మాజీ ఎమ్మెల్యే బొడిగ శోభ పాల్గొన్నారు.

## రేపే కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నిక



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నిక కు అన్నిఏర్పాట్లు పూర్తయ్యాయి. 137 ఏండ్ల కాంగ్రెస్ పార్టీ చరిత్రలో అధ్యక్ష ఎన్నికకు ఓటింగ్ జరుగుతుండటం ఇది ఆరోసారి. సోనియా, రాహుల్ గాంధీ,ప్రియాంక గాంధీ బరిలో లేకపోవడం వల్ల 24 ఏండ్ల సుదీర్ఘ విరామం తర్వాత గాంధీ కుటుంబేతర వ్యక్తి కాంగ్రెస్ అధ్యక్ష పగ్గాలు చేపట్టనున్నారు. కాంగ్రెస్ నేతలు మల్లికార్జున ఖర్గే, శశిథరూర్ మధ్య పోటీ నెలకొంది. 9వేల మందికిపైగా ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ, పీసీసీ ప్రతినిధులు సోమవారం జరిగే అధ్యక్ష ఎన్నికకు ఓట్లు వేయనున్నారు. దేశంలో అన్ని రాష్ట్రాల పీసీసీ కార్యాలయాల్లో, ఏఐసీసీ కార్యాలయంలో, భారత్ జోడో యాత్ర క్యాంప్ లో కూడా పోలింగ్ జరగనుంది. భారత్ జోడో యాత్ర క్యాంప్ లో రాహుల్ సహా..ముఖ్యనేతలంతా ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. ప్రతి రాష్ట్రానికి ఒక రిటర్నింగ్ అధికారి, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులుగా పలువురు నేతలను కాంగ్రెస్ ఎన్నికల కమిటీ ఎంపిక చేసింది. తెలంగాణకు రిటర్నింగ్ అధికారిగా రాజమోహన్ ఉన్నితన్, ఢిల్లీకి రిటర్నింగ్ అధికారిగా మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ వ్యవహరిస్తున్నారు. రేపు ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తామని ఎన్నికల అథారిటీ

వివరాలు 2లో..

## మునుగోడులో మూడో స్థానానికై బిఎస్పి పాట్లు....



(మునుగోడు /శుభ తెలంగాణ ) మునుగోడు ఉప ఎన్నికను వేదికగా చేసుకుని తన ప్రాబల్యాన్ని నిరూపించుకోవాలని ఆశపడిన ఆ పార్టీ అధ్యక్షుడు మాజీ ఐపీఎస్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కు భంగపాటు తప్పేట్టు లేదు.ఈ ఎన్నికల్లో గెలుపు

వివరాలు 2లో..

## నాంపల్లి మండలం దామెరలో వివేక్ వెంకటస్వామి ప్రచారం



**హైదరాబాద్(శుభ తెలంగాణ):**సీఎం కేసీఆర్ అవినీతిలో మునిగిపోయారని మునుగోడు ఉప ఎన్నిక బీజేపీ స్టీరింగ్ కమిటీ ఛైర్మన్ వివేక్ వెంకటస్వామి అన్నారు. పరిపాలన తెలియని ముఖ్యమంత్రిపై మునుగోడు ప్రజలు తిరగబడాలని పిలుపునిచ్చారు. రాజగోపాల్ రెడ్డికి మద్దతుగా నాంపల్లి మండలం దామెర గ్రామంలో వివేక్ వెంకటస్వామితో పాటు రాజ్యసభ ఎంపీ లక్ష్మణ్ ప్రచారం నిర్వహించారు. మోడీ పాలనలో యూపీలో 50 లక్షల ఇళ్లు నిర్మిస్తే తెలంగాణలో గత 8ఏండ్లలో 16 లక్షల ఇళ్లు కట్టే అవకాశమున్నా సీఎం పట్టించుకోలేదని విమర్శించారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు ఎన్ని ఇళ్లు కట్టారో చెప్పాలని డిమాండ్ చేశారు. పేదలకు ఇళ్లు

వివరాలు 2లో..

## గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్ష ప్రశాంతం



**హైదరాబాద్(శుభ తెలంగాణ):**తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్ -1 ప్రిలిమినరీ పరీక్ష పెద్దపల్లి జిల్లాలో ప్రశాంతంగా నిర్వహించారు.ఆదివారం గ్రూప్ -1 ప్రిలిమినరీ పరీక్ష సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. సంగీత సత్యనారాయణ పెద్దపల్లిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ట్రినిటీ ఫార్మాస్యూటికల్ కళాశాల, గాయత్రి డిగ్రీ కళాశాలలను సందర్శించి పరీక్ష నిర్వహణా తీరును పరిశీలించారు. ఈ

వివరాలు 2లో..

## కేసీఆర్ పై విమర్శలు చేయడం విడ్డూరం : మంత్రి జగదీష్



**హైదరాబాద్(శుభ తెలంగాణ):**బూర నర్సయ్య గౌడ్ రెండ్రోజులు ఢిల్లీలో పడిగాపులు కాసినా తరుణ్ చుగ్ అపాయింట్?మెంట్ ఇవ్వలేదని మంత్రి జగదీష్ రెడ్డి అన్నారు. రెండు సార్లు ఎంపీ టికెట్ ఇచ్చి.. ఉన్నత విద్యావంతుడు అని గౌరవించిన కేసీఆర్ పై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. బూరనర్సయ్య తీరును తప్పుబడుతూ మంత్రి జగీదష్ రెడ్డి ట్వీట్ చేశారు. టీఆర్ఎస్ కు రాజీనామా చేసిన బూర నర్సయ్య గౌడ్ నిన్న ఢిల్లీకి వెళ్లి బీజేపీ పెద్దలతో భేటీ అయ్యారు. తెలంగాణ ఉద్యమంలో బూర నర్సయ్య గౌడ్ క్రియాశీలక పాత్ర పోషించారు. 2013 సంవత్సరంలో టీఆర్ఎస్‌లో చేరిన ఆయన.. 2014 లోక్ సభ ఎన్నికల్లో భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం నుంచి పోటీ చేసి గెలుపొందారు. 2019లో జరిగిన లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చేతిలో ఓటమిపాలయ్యారు. .2019లో ఎంపీగా ఓడిన తర్వాత చాలా అవమానాలు ఎదుర్కొంటున్నానని తన రాజీనామా లేఖలో బూర నర్సయ్య పేర్కొన్నారు.

## నాంపల్లి మండలం దామెరలో వివేక్ వెంకటస్వామి ప్రచారం

-మొదటి పేజి తరువాయి
కట్టివ్వని కేసీఆర్.. తన కుటుంబం కోసం మాత్రం 100 ఎకరాల్లో ఫాంహౌస్ నిర్మించుకున్నారని ఆరోపించారు. కేంద్రం ఇళ్ల నిర్మాణం కోసం ఇస్తున్న నిధులను తుగ్లక్ ముఖ్యమంత్రి ప్రాజెక్టుల నిర్మాణానికి ఖర్చు చేస్తున్నడని వివేక్ వెంకటస్వామి మండిపడ్డారు.

## గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్ష ప్రశాంతం

-మొదటి పేజి తరువాయి
కలెక్టర్ పరీక్షా కేంద్రాల్లో అధికారులు తీసుకున్న బయో మెట్రిక్ హాజరు నమోదును, పరీక్ష నిర్వహణ తీరును, సీసీ కెమెరాల పని తీరును పరిశీలించారు. జిల్లాలో 16 పరీక్షా కేంద్రాల్లో పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు తెలిపారు. మొత్తం 16 పరీక్షా కేంద్రాల్లో 6067 మంది పరీక్ష రాయాల్సి ఉండగా, 1384 మంది గైర్హాజరు కాగా, 4683 మంది హాజరైనారని, 77.19 శాతం హాజరు నమోదు అయినట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాలను రామగుండం పోలీస్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి, పెద్దపల్లి డీసీపీ రూపేష్ లు పరిశీలించారు. బందోబస్తులో పెద్దపల్లి ఏసీపీలు సారంగపాణి, గిరిప్రసాద్, సీఐలు ప్రదీప్ కుమార్, అనిల్ కుమార్, ఇంద్రసేనారెడ్డి, సతీష్, లక్ష్మీనారాయణ, రమేష్ ఎస్సైలు రాజేష్, ఉపేందర్, శ్రీనివాస్, మహేందర్, వెంకటకృష్ణ తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రచారంలో ఒకరికొకరు ఎదురుపడ్డ రాజగోపాల్ రెడ్డి, కేఏ పాల్

-మొదటి పేజి తరువాయి
టీజేఎస్ నుంచి పల్లె వినయ్ కుమార్, ప్రజాశాంతి పార్టీ నుంచి కేఏ పాల్ లు ఇప్పటికే నామినేషన్లు వేశారు. ఆరున ఫలితాలు వెలువడనున్నాయి.

## రేపే కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నిక

-మొదటి పేజి తరువాయి
చైర్మన్ మిస్త్రి తెలిపారు. ఓటు వేసే వ్యక్తులు మద్దతిచ్చే వ్యక్తికి టిక్ మార్క్ సూచించాలన్నారు. పోలింగ్ సజావుగా సాగేందుకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు మిస్త్రి. సోనియా గాంధీ, మన్మోహన్ సింగ్ రేపు ఢిల్లీలోని పార్టీ కార్యాలయంలో ఓటు వేస్తారన్నారు. రాహుల్ గాంధీ జోడో యాత్రలో ఓటు వేసేందుకు ఏర్పాట్లు చేశామన్నారు.

## కాప్రా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా ఎన్నికైన శనిగరం అశోక్....



(కాప్రా /శుభ తెలంగాణ )మేడ్చల్ జిల్లా లోని కాప్రా మండల్ లో కాప్రా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడుగా హెచ్ఎంటీవీ రిపోర్టర్ శనిగరం అశోక్ ఎన్నికయ్యారు.అలాగే కాప్రా ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శిగా నమస్తే తెలంగాణ రిపోర్టర్ గడ్డమీద బాలరాజు, కాప్రా ప్రెస్ క్లబ్ కోశాధికారిగా మన తెలంగాణ రిపోర్టర్ లక్కిడి బాల్ రెడ్డి ఆదివారం జరిగిన ప్రెస్ క్లబ్ ఎన్నికల్లో ఎన్నికయ్యారు.కాప్రా ప్రెస్ క్లబ్ ఎన్నికల్లో గెలుపొందిన నూతన కమిటీకి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపిన శుభ తెలంగాణ జిల్లా న్యూస్ కరస్పాండెంట్, దళిత్ జర్నలిస్ట్ ఫోరం సభ్యులు డి శ్రీనివాస్ రావు .

## మునుగోడులో మూడో స్థానానికై బిఎస్పి పాట్లు....

-మొదటి పేజి తరువాయి
సంగతి అటుంచితే కనీసం మూడో స్థానం దక్కినా చాలనే ఆలోచనలో ఆ పార్టీ నాయకులు ఉన్నారు.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తన పదవికి రాజీనామా చేసి బీఎస్పీ లో చేరడంతో ఆ పార్టీలో నూతన ఉత్తేజం కనిపించింది. అయితే లోపం ఎక్కడ ఉందో తెలియక పోయినప్పటికీ పార్టీ శ్రేణుల్లో మాత్రం నిరాశ, నిస్పృహ స్పష్టంగా కనిపిస్తోంది. ఆయన రాకతో మునుగోడులో తమ సత్తా నిరూపించుకోవాలని పార్టీ నాయకులు తమ వంతు ప్రయత్నం చేస్తున్నప్పటికీ ఆచరణలో మాత్రం అది విఫలం అవుతోంది.ఆదివారం నాడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ స్వయంగా మునుగోడులో పర్యటించినప్పటికీ కొంత వరకే ప్రజలను ఆకర్షించే అవకాశం ఉంటుందని బిజెపి మరియు టిఆర్ఎస్ పోటాపోటీగా ప్రచారంలో దూసుకుపోతున్నప్పటికీ ఇద్దరాయకుల పై కొద్ది వరకు అసహనం వ్యక్తం చేస్తున్న మునుగోడు ప్రజలు. వేచి చూద్దాం త్వరలో మునుగోడు ప్రజల తీర్పు ఎటువైపు....

## ప్రతీక్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాబ్ మేళా..18 వేల ఉద్యోగాలు

-మొదటి పేజి తరువాయి
కల్పిస్తున్నామని ఫౌండేషన్ చైర్మన్ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. రానున్న రోజుల్లో ఇలాంటివి మరిన్ని ఏర్పాటు చేస్తామని చెప్పారు. జాబ్ మేళా ఏర్పాటు చేయటం సంతోషంగా ఉందని విద్యార్థులు అన్నారు.

# మోసం బీజేపీ నైజం..

-3 పేజి తరువాయి
నీళ్లలో వాటా తేల్చడం లేదని విమర్శించారు. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయకు రూ.24 వేల కోట్లు ఇవ్వాలని నీతి ఆయోగ్ చెప్పిందని, ఇప్పటివరకు 24 పైసలు కూడా ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు.

**ఫ్లోరైడ్ సమస్యకు శాశ్వత పరిష్కారం**

ఏడు దశాబ్దాలుగా ఫ్లోరైడ్‌తో మునుగోడు బాధపడిందని, గతంలో పాలించిన కాంగ్రెస్, బీజేపీలు ఫ్లోరైడ్ బాధలు పట్టించుకోలేదన్నారు. ఎన్నికల్లో హామీ ఇవ్వకున్నా సీఎం కేసీఆర్ మిషన్ భగీరథ తెచ్చారని, మునుగోడు నియోజకవర్గంలో ఫ్లోరైడ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపారని వెల్లడించారు. మునుగోడు ప్రజలపై సీఎం కేసీఆర్‌కు ఉన్న ప్రేమ మోదీకి ఎందుకు ఉంటుందని ప్రశ్నించారు. యాదాద్రిలో అద్భుతమైన ఆలయాన్ని నిర్మించిన నాయకుడు కేసీఆర్ అని చెప్పారు. నల్లగొండ జిల్లా రైతాంగానికి సాగునీరు పారించిన ఘనత ముఖ్యమంత్రిదేనని స్పష్టం చేశారు.కాళేశ్వరం ప్రాజెక్టుతో భూమికి భారమయ్యేలా పంటలు పండుతున్నాయని చెప్పారు. ఎస్సారెస్పీ నుంచి తుంగతుర్తి, కోదాడ, సూర్యాపేట జిల్లాల చిట్టచివరి భూముల వరకు సాగునీళ్లు ఇస్తున్నామని చెప్పారు. నల్లగొండలో బత్తాయి మార్కెట్, నకిరేకల్‌లో నిమ్మకాయల మార్కెట్ ఏర్పాటు చేశామన్నారు. పోరాటాల జిల్లా నల్లగొండ ప్రజలను మోసం చేయడానికి బీజేపీ ప్రయత్నిస్తున్నదని చెప్పారు. రాజగోపాల్ రెడ్డి స్వార్థం వల్లే..ఎనిమిదేండ్లుగా అన్యాయం చేస్తున్న బీజేపీకి ఓట్లు అడిగే హక్కు లేదని విమర్శించారు. డబ్బు పంచి ఎన్నికల్లో గెలుస్తామనే అహంకారంతో బీజేపీ ఉందన్నారు. రాజగోపాల్ రెడ్డి స్వార్థం వల్లే మునుగోడు ఉపఎన్నిక వచ్చిందని చెప్పారు. కాంట్రాక్టుల కోసం కోమటిరెడ్డి రాజీనామా చేశాడని దుయ్యబట్టారు. టీఆర్ఎస్ గెలుపుతోనే మునుగోడు అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. బీజేపీ నేతలు గోబెల్స్ ప్రచారం చేస్తున్నారని చెప్పారు. వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్‌కు అప్పగించేందుకే నల్లచట్టాలు రూపొందించాని విమర్శించారు. అన్ని ధరలు పెంచి ప్రజలపై బీజేపీ మోయలేని భారాలు వేసిందని విమర్శించారు. బీజేపీ పాలనలో దేశంలో ఆకలి పెరిగిపోయిందని, ప్రపంచ ఆకలి సూచీలో భారత్ 107వ స్థానానికి పడిపోయిందన్నారు. కేంద్రంలోని ప్రధాని మోదీ పాలనలో ఏ వర్గానికి న్యాయం జరుగలేదన్నారు.

# కాంగ్రెస్ కొత్త దళపతి కోసం కౌంట్ డౌన్



దేశంలో అతి పురాతనమైన పార్టీగా ఉన్న కాంగ్రెస్ లో సంస్థాగత ఎన్నికలు జరగనున్నాయి. అది కూడా రెండు దశాబ్దాల సుదీర్ఘ కాలం తరువాత జరుగుతున్న ఎన్నికలు కావడంతో దేశవ్యాప్తంగా ఆసక్తి అయితే ఉంది. కాంగ్రెస్ అధ్యక్షుడిగా గాంధీ కుటుంబ సభ్యులు కాకుండా ఇతరలు కుర్చీ మీద కూర్చోవడం గతంలో జరిగినా ఈసారికి కూడా ఒక ప్రత్యేకత ఉంది.కాంగ్రెస్ కురు వృద్ధుడు ఇందిరాగాంధీ హయాం నుంచి కూడా ఆ పార్టీకి అంకితం అయి పనిచేస్తున్నా తగినంత గుర్తింపు తెచ్చుకోని నేతగా కర్నాటకకు చెందిన మల్లికార్జున ఖర్గె ఉన్నారు. ఆయనకు సోనియా గాంధీ మంచి గుర్తింపు ఇచ్చారు. అది కూడా యూపీఏ సర్కార్ ఓడాక ఒక టెర్మ్ లోక్ సభలో కాంగ్రెస్ విపక్ష నేతగా చాన్స్ ఇస్తే మరోసారి రాజ్యసభలో కాంగ్రెస్ తరఫున విపక్ష సారథిగా ఖర్గె ఉన్నారు.ఇపుడు ఆయన్ని తీసుకువచ్చి కాంగ్రెస్ అగ్రాసనం మీద కూర్చోబెట్టాలనుకుంటున్నారు. ఖర్గె విధేయత ఎంత గొప్పది అంటే ఆయనకు ఎన్నో సార్లు కర్నాటక వంటి ఒక పెద్ద రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా అయ్యే అవకాశం చివరి నిముషం దాకా వచ్చి వెనక్కి పోయినా కాంగ్రెస్ అధినాయకత్వం మీద ఏ మాత్రం అసంతృప్తి పెంచుకోకుండా కట్టుబడి పనిచేశారు. ఆయన కంటే ముందు రాజస్థాన్ సీం అశోక్ గెహ్లాట్ ని అధ్యక్షుడిగా కాంగ్రెస్ అనుకుంది. కానీ ఆయన ముఖ్యమంత్రి పదవి కోసం రాజస్థాన్ లోనే సొంత పార్టీలో చిచ్చు పెట్టే ప్రయత్నం చేశారన్న ప్రచారం నేపథ్యంలో తప్పించారు. మరి ఆయనతో పోలిస్తే ఖర్గె విధేయత చాలా గొప్పది అనే చెప్పుకుంటారు.అందుకే ఆయనకే గాంధీలు ఓటేస్తున్నారు. ఇక మరో పోటీదారుగా కేరళకు చెందిన మాజీ కేంద్ర మంత్రి శశిధరూర్ ఉన్నారు. ఆయన నవ భావాలు ఉన్న కాంగ్రెస్ నేత. గాంధీల మాటకు విలువ ఇస్తూనే కాంగ్రెస్ ని తాను అనుకున్న తీరున ముందుకు తీసుకువెళ్లాలని భావించే వ్యక్తి. అయితే ఆయన భావజాలం గాంధీలకే కాదు కాంగ్రెస్ లో ఎంతమందికి నచ్చుతుంది అన్నది కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికల్లో తేలిపోనుంది.ఇక దేశవ్యాప్తంగా కాంగ్రెస్ కి పదివేల మంది దాకా డెలిగేట్లు ఉన్నారు. వీరే ఓటర్లుగా రేపు అధ్యక్షుడిని ఎన్నుకుంటారు. కర్నాటకలో పాదయాత్రలో ఉన్న రాహుల్ గాంధీ అక్కడే తన ఓటు హక్కుని వినియోగించుకోనున్నారు. అవసరమైన పోలింగ్ బాక్సులను అన్ని రాష్ట్రాలకు పంపించారు. ఇక ఓట్ల లెక్కింపు ప్రక్రియ ఈ నెల 20న ఢిల్లీలో జరుగుతుంది. మొత్తానికి ఓటింగ్ లో ఏ ఆసక్తికరమైన పరిణామాలు ఉంటాయో చూడాలి. అదే టైం లో ఎవరు ప్రెసిడెంట్ అయినా ఈ సారి సౌత్ కే కాంగ్రెస్ పీఠం అని స్పష్టం అవుతున్న విషయం.

# బీజేపీ ఫోన్...మా యుద్ధం మాదే అంటున్న పవన్



ఏపీలో అఫీషియల్ గా బీజేపీతో పవన్ కళ్యాణ్ జనసేన పొత్తు ఉంది. ఇది అందరికీ తెలిసిన విషయమే. 2020 జనవరిలో ఈ పొత్తు కుదురింది. అయితే 2021 ఏప్రిల్ లో జరిగిన తిరుపతి లోక్ సభ బై పోల్ తరువాత ఈ పొత్తు పెద్దగా ముందుకు సాగడం లేదు అన్నది అయితే ప్రచారంలో ఉన్న మాట. పవన్ తోవ పవన్ దే అన్నట్లుగా ఆయన కార్యక్రమాలు నిర్వహించుకుంటున్నారు.మరో వైపు చూస్తే బీజేపీ తన శక్తి మేరకు బలం మేరకు జనంలోకి వస్తోంది. అయితే బీజేపీలో మాత్రం జనసేనతోనే మా పొత్తు అని ఢిల్లీ నుంచి గల్లీ వరకూ ఉన్న నాయకులు అంతా చెబుతున్నారు. వచ్చే ఎన్నికల్లో జనసేన బీజేపీ కూటమిగా ఎన్నికలను ఎదుర్కొంటామని అంటున్నారు. కానీ అదే మాట పవన్ నోటి వెంట రావడంలేదని అంతా అంటారు.ఇదిలా ఉండగా ఏపీలో టీడీపీతో కలసి నడవాలని జనసేన ఆలోచిస్తోంది అని కూడా ప్రచారం సాగుతోంది. కుదిరితే బీజేపీతో కలిపి 2014 నాటి పొత్తులను రిపీట్ చేయాలని కూడా జనసేన వెయిట్ చేస్తోంది. కానీ బీజేపీ ఇప్పటిదాకా అయితే ఏపీలో టీడీపీతో పొత్తుల మీద పెదవి విప్పలేదు. దాంతో ఈ సందిగ్ధం ఇలా కొనసాగుతోందిఇదిలా ఉంటే బీజేపీతో పవన్ సంబంధాలు ఎలా ఉన్నాయి అన్నది చర్చకు వచ్చినపుడు గ్యాప్ ఉంది అనే అంటున్నారు. దానికి ఉదాహరణలుగా ఈ మధ్యనే భీమవరం టూర్ కి ప్రధాని మోడీ వస్తే ఆహ్వానం ఉన్నా పవన్ పాల్గొనలేదు అని చెబుతున్నారు. అలాగే ఢిల్లీలో ఆజాదీ అమృతోత్సవ్ కార్యక్రమం మీద ప్రధాని దేశంలోని వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహిస్తే దానికి కూడా పవన్ వెళ్లలేదు.దాంతో పాటు పవన్ ఈ ఏడాది మార్చిలో బీజేపీ వారిని బహిరంగంగా అడిగిన రోడ్ మ్యాప్ మీద కూడా వారు ఎటూ తేల్చి చెప్పకపోవడం వల్లనే పవన్ ఇలా దూరంగా ఉంటున్నారు అని అంటున్నారు. ఇదిలా ఉండగా విశాఖ తాజా టూర్ లో మీడియాతో మాట్లాడిన పవన్ కళ్యాణ్ ప్రతి చిన్న విషయానికి మా మిత్ర పక్షం బీజేపీ కేంద్రంలో అధికారంలో ఉందని వారితో చెప్పాలని లేదని విశాఖలో తన పార్టీ నేతల అరెస్టుల మీద కామెంట్స్ చేశారు. ఏపీలో జరిగే అన్ని విషయాల మీద మమ్మీ డాడీ అంటూ కేంద్ర పెద్దలకు ఫిర్యాదు చేయలేమని ఆయన అనడమూ విశేషం. మాదీ ఒక రాజకీయ పార్టీ. మా యుద్ధం మేము చేసుకుంటామని ఆయన అనడం బట్టి కేంద్రంలో బీజేపీ సాయం తమకు వైసీపీతో పోరులో పెద్దగా అవసరం లేదనే అన్నట్లుగా మాట్లాడారు. ఇక మరో విషయం ఏంటి అంటే బీజేపీ ఏపీ ప్రెసిడెంట్ సోము వీర్రాజు జనసేన కార్యకర్తల అరెస్ట్ మీద ఫోన్ చేసి పవన్ తో మాట్లాడారు. వాటిని ఆయన బహిరంగంగా ఖండించారు కూడా. పవన్ అరెస్ట్ అవుతారు అన్న వార్తల నేపథ్యంలో ఆయన్ని టచ్ చేయాలనుకుంటే ఏం జరుగుతుందో చూస్తారంటూ ఏపీ సర్కార్ మీద నిప్పులే చిరిగారు.ఆ మీదట పవన్ తో ఫోన్ లో మాట్లాడుతూ తాను విశాఖ వస్తానని సోము చెప్పగా ప్రస్తుతం అంతా బాగానే ఉంది రావాల్సిన అవసరం లేదన్నట్లుగా పవన్ జవాబిచ్చారని అంటున్నారు. అంటే తమ మిత్రుడికి సాయంగా బీజేపీ రంగంలోకి దిగాలనుకున్నా పవన్ మాత్రం తనది ఒంటరి పోరాటమే అని తేల్చి చెప్పారా అన్నట్లుగా చర్చ అయితే సాగుతోంది.మరో వైపు చూస్తే టీడీపీ అధినేత చంద్రబాబు కూడా పవన్ తో ఫోన్ లో మాట్లాడి అన్ని విషయాలు తెలుసుకున్నారని సమాచారం. ఒక చంద్రబాబు లోకేష్ బాహాటంగానే జనసేన కార్యకర్తల అరెస్ట్ ని ఖండించారు. అంతే కాదు పవన్ కార్యక్రమాలకు పోలీసులు అడ్డు తగలడాన్ని కూడా వారు తప్పు పట్టారు. ఇవన్నీ ఇలా ఉంటే బీజేపీ సాయం వద్దు అని పవన్ ఎందుకు అనుకుంటున్నారు అన్నదే పాయింట్ ఇక్కడ.మేము ఒక స్వతంత్ర పార్టీ మా పోరాటం మేము చేసుకుంటామని మీడియా ముందే ఎందుకు చెబుతున్నారన్నదే చర్చగా ఉంది. పవన్ వైఖరి చూస్తే బీజేపీ మీద గుర్రుగా ఉన్నారా అన్న మాటలు వినిపిస్తున్నాయి. కేంద్రంలోని బీజేపీ పెద్దలు వైసీపీతో స్నేహంగా ఉంటూ రావడాన్ని ఆయన తప్పుపడుతున్నారని ఆ బంధాలు తెంచుకుంటేనే మన బంధం కలిసేది అని ఆయన ఖండితంగా చెప్పదలచుకున్నారని అంటున్నారు.

# ములుగులో సమ్మక్క.. మునుగోడులో సారక్క.. రేవంత్ సెంటిమెంట్ టచ్

తెలంగాణ రాజకీయాల్లో ప్రజల మనసులను అత్యంత హత్తుకునేలా మాట్లాడగలిగేది ఇద్దరే ఇద్దరు. ఒకరు సీఎం కేసీఆర్ అయితే మరొకరు పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి. పరిస్థితులకు సామెతలను జోడించి.. చెప్పదల్చుకున్నది సూటిగా గుండెల్లోకి చేరేలా చెప్పడం వీరి నైజం. అందుకే వీరి ప్రెస్ మీట్ లన్నా.. బహిరంగ సభలన్నా ప్రజలు టీవీలకు అతుక్కుపోతారు. ఆ సమయంలో చానెళ్ల టీఆర్పీలు అమాంతం పెరిగిపోతుంటాయి.సెంటిమెంటచ్‌సెంటిమెంట్ టచ్ రగిలించడంలో కేసీఆర్ ఏపాటి ప్రావీణ్యులో అందరికీ తెలిసిందే. అందులోనూ తెలంగాణ వాదాన్ని ఆయన ఎత్తుకున్న తీరు చాలా చక్కటి ఉదాహరణ. ఏమాత్రం అవకాశాలు లేని స్థితిలో తెలంగాణ ప్రస్తావన కూడా నేరంగా మారిన పరిస్థితుల్లో కేసీఆర్ ప్రత్యేక రాష్ట్ర వాదాన్ని పైకి తెచ్చారు. అంతెందుకు..? 2018లో ముందస్తు ఎన్నికలకు వెళ్లి.. టీడీపీ-కాంగ్రెస్-వామ పక్షాల కూటమిని ఎదుర్కొన్న సందర్భంలో ఒకానొక దశలో టీఆర్ఎస్ కు ఎదురుగాలి వీచింది.అదే సమయంలో టీడీపీ అధినేత ఏపీ అప్పటి సీఎం చంద్రబాబును చూపి కేసీఆర్ తెలంగాణ వాదం అనే సెంటిమెంట్ ను టచ్ చేశారు. దీంతో ప్రజలు కారు గుర్తుకు గుద్దేశారు. అలా ఉంటుంది.. మరి కేసీఆర్ సెంటిమెంట్ టచ్. ఇక రేవంత్ విషయానికి వస్తే.. 'కూట్లో రాయితీయలేని వాడు ఏటో రాయిని తీస్తాడంట'వంటి సామెతలను జోడించి ప్రసంగాలు చేయడంలో ప్రెస్ మీట్లను రంజింప జేయడంలో సిద్ధహస్తులు. ఈ వాక్చాతుర్యమే ఆయనను కాంగ్రెస్ లో ఎంతమంద సీనియర్ల ఉన్నప్పటికీ అనతి కాలంలోనే ప్రతిష్ఠాత్మక పీసీసీ పదవి దక్కేలా చేసింది. ఆ మాటకొస్తే తెలుగు రాష్ట్రాల రాజకీయాల్లోనే ములుగు ఎమ్మెల్యే సీతక్క అలియాస్ ధనసిరి అనసూది ప్రత్యేక స్థానం. నక్సలైట్ ప్రస్థానం ముగించి జనజీవనం స్రవంతిలోకి వచ్చి అటునుంచి టీడీపీ ద్వారా రాజీకీయాల్లోకి అడుగుపెట్టిన సీతక్క అంటే రాజకీయాల్లో అందరికీ గౌరవమే ఇది అక్కడి ఓటర్లకు బాగా కనెక్టవుతోంది. తెలంగాణలో సమ్మక్క-సారక్కలకు ఉన్న ఆరాధ్యనీయత అందరికీ తెలిసిందే. చాలామంది తమ ఇంటి దేవతలుగానూ వారిని కొలుస్తుంటారు. సరిగ్గా ఆపాయింట్ ను పట్టుకుని రేవంత్.. మునుగోడులో సమ్మక్క-సారక్కల ప్రస్తావన తెస్తున్నారు.

శుభ తెలంగాణ
RNI-TELTEL/2017/72695
ఉన్నది ఉన్నట్టుగా రాసే తెలుగు దినపత్రిక
సోమవారం | మేడ్చల్
17 అక్టోబర్ 2022
www.subhatelangana.in



# నూతనంగా సీసీ కెమెరాలు ప్రారంభోత్సవం

- నేర నియంత్రణకు - నేర పరిశోధనకు సిసి కెమెరాల
- ఎమ్మెల్యే దేవ్ రెడ్డి సుధీర్ రెడ్డి
- కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి



ఎల్బీనగర్ నియోజకవర్గం హయత్ నగర్ డివిజన్ పరిధిలోని సూర్య నగర్ కాలనీ (ఈస్ట్) సంక్షేమ సంఘం వారి ఆధ్వర్యంలో 30 సీసీ కెమెరాలు ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవ్ రెడ్డి సుధీర్ రెడ్డి, హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్యెం నవజీవన్ రెడ్డి,హయత్ నగర్ ఇన్స్పెక్టర్ హెచ్. వెంకటేశ్వర్లు ప్రారంభించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలనీవాసులు సొంత డబ్బులతో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం చాలా సంతోషకరం,ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం అని అన్నారు.ఈ మధ్యకాలంలో చైనీస్ స్నాచింగ్లు జరుగుతున్నాయి. పెద్ద అంబర్పేట్, కుంట్లూర్ రోడ్డు లో చెడ్డి గ్యాంగ్ హల్ చల్ చేశారు.ఎలాంటి నేరాలు జరిగిన సీసీ కెమెరాలు నేర నియంత్రణకు,నేర పరిశోధనకు పని చేస్తాయన్నారు. సీసీ కెమెరాలు వల్ల నేరం చేసే వారి సంఖ్య తగ్గుతుంది. నేరాలు చేసిన అంతకులను పట్టుకోవడానికి సీసీ కెమెరాలు సహాయపడుతాయి.ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ నరసింహ,మాజీ కార్పొరేటర్లు సామ తిరుమలరెడ్డి,కొప్పుల విట్టల్ రెడ్డి,డివిజన్ తెరాస అధ్యక్షుడు చెన్నగోని శ్రీధర్ గౌడ్,రాకేష్,సంక్షేమ సంఘం వాసులు యాదగిరి చారి, యాదగిరి గౌడ్, యాదగిరిరెడ్డి,యాదయ్య గౌడ్,జ్యోతిశ్వర్ గౌడ్, దశరథ్ రెడ్డి,సంపత్ కుమార్, కాలనీవాసులు పాల్గొన్నారు.

## ఇంటింటి ప్రచారంలో పాల్గొని పులి రజిని కాంత్



మునుగోడు ఉప ఎన్నికలలో ప్రచారంలో భాగంగా చండూరు మున్సిపాలిటీ ఎనిమిదో వార్డులో పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ ఆదేశానుసారంగా 8 వ వార్డు ఇంచార్జి పులి రజినీకాంత్ ఇంటింటి తిరుగుతూ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి కారు గుర్తుకు ఓటు వేయమని ప్రచారం చేసి, అనంతరం సాలమ్మ అనే వృద్ధురాలు పక్షవాతం వచ్చే అనారోగ్యంతో బాధపడుతుంటే వారిని కూడా పరామర్శించరు.ఈ కార్యక్రమంలో స్థానిక టిఆర్ఎస్ నాయకులు నగేష్ గుండూరి లింగస్వామి గండూరి శివ రమేష్ సదాంత్. ఖలీల్ లో పాల్గొన్నారు

## దేవాలయాల్లో దొంగల బీభత్సం!

- దేవుళ్ళకు కూడా రక్షణ కరువాయే!



ఇల్లందు: భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఇల్లందు మండలంలో ఆదివారం తెల్లవారుజామున అంబజార్ సమీపంలో గల శివాలయం గుడిలో దొంగతనానికి పాల్పడిన దుండగులు. మనకు రక్షణగా భావించే దేవుళ్ళకే రక్షణ కరువైందనే భావన భావించక తప్పట్లేదు. ఎందుకంటే నిత్యం రద్దీగా ఉండే జన సమూహంలో ఉన్నటువంటి శివాలయం గుడిలో విలువైన ఆభరణాలు , వస్త్రాలుఅపహరణకు గురైనట్లు అలాగే రాత్రివేళ గుడికి కాపలాగా ఉండేటువంటి వాచ్మెన్ పై కూడా దాడి జరిగినట్లు సమాచారం. వెంటనే సమాచారాన్ని అందుకున్న పోలీసు అధికారులు హుటాహుటిన శివాలయం గుడి చేరుకొని జరిగిన సంఘటనలు తెలుసుకొని విచారణ చేపట్టారు. ఇలాంటి కొన్ని దొంగతనాల సంఘటనలు ఇల్లందు ప్రజలు మరువక ముందే తిరిగి దొంగతనాలకు దుండగులు పాల్పడుతుండడం వల్లన ప్రజలకు రికంటిమీద కునుకు లేకుండా పోతుందంటూ ప్రజలు వాపోయారు.

## అక్రమ పార్కింగ్లకు కేరాఫ్ అడ్డగా హబ్సిగూడ సుప్రభాత్ హొటల్




- నడిరోడ్లపైనే ఇష్టాను రాజ్యాంగ అక్రమ పార్కింగ్
- జీవో ప్రకారం కనీస పార్కింగ్ సదుపాయం లేకపోతే రెన్యువల్ రద్దు చేయాలని అధికారులకు తెలియదా
- అధికారులు మామూళ్ల మత్తులో ఊగుతున్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి
- చర్యలు తీసుకోవడంలో విఫలం అవుతున్న సంబంధిత అధికారులు
- రోడ్డును ఆక్రమించి పార్కింగ్ స్థలం చేసిన హబ్సిగూడ సుప్రభాత్ హొటల్ యజమానులు
- సాయంత్రం వేళలో ట్రాఫిక్ జామ్ తో ఇబ్బంది పడుతున్న సామాన్యులు
- అక్రమ పార్కింగ్ తో అవస్థలు పడుతున్న ప్రజలు

హబ్సిగూడ లోని సుప్రభాత్ హొటల్ నిర్వాహకులు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు సరిపడ పార్కింగ్ స్థలం లేక నడిరోడ్డును సైతం హొటల్ పార్కింగ్ కోసం అక్రమంగా కబ్జా చేస్తున్నారు ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని స్థానికులు అంటున్నారు

అక్రమంగా రోడ్డును ఆక్రమించి పార్కింగ్ స్థలాలుగా మార్చి ఇబ్బంది పెడుతున్న హొటల్ యజమానులు సాయంత్రం వేళలో స్కూళ్లు కాలేజీలు ఆఫీసుల నుంచి ఇంటికి వెళ్లాలంటే హబ్సిగూడ రామంతపూర్ ఉప్పల్ లో హొటల్ ల వద్ద అనుమతులు లేకున్నా అక్రమ పార్కింగ్ చేస్తూ ఇష్ట రాజ్యాంగ రోడ్డును ఆక్రమించుకొని రోడ్డును పార్కింగ్ స్థలాలను మార్చి ప్రజలను ఇబ్బంది పెడుతున్న కూడా ట్రాఫిక్ పోలీసులు ఎందుకు వీటిపై చర్యలు తీసుకుంటా లేరని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. నామమాత్రంగా నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారని విమర్శలు వెలిగిస్తున్నాయి, పార్కింగ్ లేని హొటల్లను షాపింగ్ కాంప్లెక్స్ పై చర్యలు ఎందుకు తీసుకుంటే లేరని సామాన్య ప్రజలకు రోజు నరకంగా మారుతున్న అక్రమ ట్రాఫిక్ సమస్యను పోలీసులు చర్యలు ఎందుకు తీసుకుంటా లేరని మున్సిపల్ అధికారులు అనుమతులు ఎలా ఇస్తున్నారని రోడ్డును ఆక్రమించుకొని రోడ్డు పైనే పాన్ డబ్బాలను పార్కింగ్ స్థలాలుగా మార్చేసినా కూడా మున్సిపల్ అధికారులు వాటిని ఎందుకు తొలగిస్తలేరని వీరికి అందవలసిన మామూలు అందుతున్నాయా? అందుకేనా సామాన్యుల బాధలు ఎవరికి పట్టవా? ఇప్పటికైనా అధికారులు కఠిన చర్యలు తీసుకోకపోతే రాను రాను రోడ్లపైనే దుకాణాలను ఏర్పాటు చేస్తారేమో అని ప్రజలు సందేహం వెళ్లబుస్తున్నారు. నోటీసులతో కాక పార్కింగ్ సదుపాయం లేని దుకాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు

## తీన్మార్ మల్లన్న టీం లోకి భారీ చేరికలు



- అవినీతి రాజకీయ అంతమే 7200 లక్ష్యం
- 7200 కి ఉచిత విద్య, ఉచిత వైద్యం, సత్వర న్యాయమే ప్రధాన ఎజెండా
- యాచారం,మంచాల మండలంలో నుండి భారీ చేరికలు

యాచారం,మంచాల మండల పరిధిలోని వివిధ గ్రామాల్లోని చాలా మంది యువత ఆదివారం 7200 టీంలో చేరారు. అనంతరం ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కన్వీనర్ సుధాకర్ మాట్లాడుతూ... ఉచిత పథకాలతో తెరాస ప్రభుత్వం రాష్ట్ర ప్రజలను ఎక్కువ కాలం మభ్య పెట్టలేదని ప్రజల స్వచ్ఛం దంగా ఆర్థికంగా ఎదిగే విధంగా ప్రభుత్వ పథకాలు ఉండలే తప్ప స్వార్థ రాజకీయ నాయకులు తమ రాజకీయ భవిష్య త్తు గురించే ప్రజలను ఉచిత పథకాలకు బానిసలు చేస్తున్నారని ఆరోపించారు.ఉచిత విద్య ,ఉచిత వైద్యం ప్రజలకు ఎంత అవసరమో వివరిస్తూ ఇవి రెండు ఉచితంగా ఉంటే ఇంకా ఏది ఉచితం అనే అవసరం లేకుండా ఉంటుంది. విద్య వైద్యం సత్వర న్యాయంబి7200కు సాధ్యమని అన్నారు రాష్ట్రంలో అవినీతి రాజకీయాన్ని అంతం చేయడమే 7200 పంతం అని అన్నా రు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని అన్ని మండలాల పరిధిలోని అన్ని గ్రామాల్లో గ్రామ కమిటీలు వేస్తామని తీన్మార్ మల్లన్న ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజలను చైతన్యవంతం చేస్తామని ప్రశ్నించే గొంతుకలుగా ప్రతి ఇంటికో తీన్మార్ మల్లన్న లాగా యువతను తయారు చేస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కో కన్వీనర్ నరసింహ, ఇబ్రహీంపట్నం నియోజకవర్గ క్యూ న్యూస్ ఇంఛార్జి రాఘవేందర్, ప్రేమలత,మధుకర్ ,శ్రీకాంత్ రెడ్డి ,ప్రవీణ్,మసూద్,అభిషేక్,కుమార్,నరేష్ ,సాయి చరణ్ ,అతిక్, నందీశ్వర్,హరి,పవనిశ్వర్ , వంశీ,లింగం మహేష్ మరియు శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ధర్మాజి గూడెం గ్రామంలో ఇంటింటి ప్రచారం

- చౌటుప్పల్ మండలం క్లస్టర్ ఇంచార్జీ దండెం రాంరెడ్డి



మునుగోడు ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం రోజు చౌటుప్పల్ మండలం, ధర్మాజీ గూడెం గ్రామంలో గడప గడపకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాల్వాయి స్రవంతి చేతి గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించిన చౌటుప్పల్ మండలం క్లస్టర్ ఇంచార్జ్, టీపీసీసీ కార్యదర్శి దండెం రాంరెడ్డి.ఈ సందర్భంగా ప్రజలతో మాట్లాడుతూ ప్రతి పేదవాడి సమస్యను వారి జీవనశైలి ఎలా ఉంది అని తెలుసుకుంటూ, ప్రతి కులాల వారి వారి జీవన ఉపదులను అడిగి తెలుసుకుంటూ,కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాలకు జీవన ఉపాధి కల్పించింది, అన్ని కులాల వారి వృత్తులను ప్రోత్సహిస్తూ వచ్చింది అని ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఉన్నపుడు చేసిన అభివృద్ధిని, పేదవాడి కోసం కాంగ్రెస్ తెచ్చిన పథకాలను గుర్తు చేస్తూ, ఇప్పుడు రాష్ట్రంలో టీఆర్ఎస్ పాలనలో మునుగోడు కు చేస్తున్న అన్యాయాన్ని అదేవిధంగా కేంద్రంలో బిజెపి పాలనలో పెరుగుతున్న ధరలను గురించి ప్రజలకు వివరించారు, కాంగ్రెస్ ప్రభుత్వం వస్తె అందరి సమస్యలు తీరతాయని, మొదటి అడుగు మునుగోడు నుండే పడాలని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాల్వాయి స్రవంతి చేతి గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు వళ్ళబోతు నారాయణ, సీనియర్ నాయకులు బత్తుల శ్రీహరి, కోంతం పద్మమ్మ, శ్రీనివాస్, జువ్వి నర్సింహా, ఉదరి జయమ్మ లింగయ్య, ఎన్.ఎస్.యు.ఐ అధ్యక్షుడు భార్గవ్, జంగ రెడ్డి,బద్రి పోశయ్య, వళ్లబోతు నరేష్, వళ్లబోతు సురేష్, బత్తుల వినోద్, వళ్లబోతు సంపత్, జంగం కిరణ్, మహిళలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు, ఎన్.ఎస్.యు.ఐ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను ఆత్మీయంగా ఇంటికి ఆహ్వానించిన సర్పంచ్



మునుగోడు ఉప ఎన్నికలలో భాగంగా ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డినీ ఆత్మీయంగా ఇంటికి ఆహ్వానించిన ఎల్లగిరి సర్పంచ్ రెక్కల ఇంద్ర సత్తిరెడ్డి శాలువాతో సత్కరించారు.

## ఘనంగా మల్లికార్జున స్వామి వారి కల్యాణం



ఆదివారం రోజున గౌరెల్లి గ్రామంలో మల్లికార్జున స్వామి వారి కల్యాణం ఆలయ నిర్వవహులు,దోటి వెంకటేష్ యాదవ్, యాదవ్,దోటి శంకర్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో అబ్దుల్లాపూర్మెట్ మండలం ఎంపీపీ బుర్ర రేఖ మహేందర్ గౌడ్,పెద్ద అంబర్ పేట్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొత్తపల్లి జైపాల్ రెడ్డి, బండరవీరాల గ్రామ సర్పంచ్ కావడి శ్రీనివాస్ రెడ్డి,ఎంపిటిసి భీమగౌని భాస్కర్ గౌడ్,అబ్దుల్లాపూర్ మెట్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొత్త ప్రభాకర్ గౌడ్,మాజీ సర్పంచ్ ఆంజనేయులు, గ్యార దాస్,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు,యాదవ కుటుంబీకులు పాల్గొన్నారు.

## ఆటో యూనియన్ అధ్యక్షుడీగా ఏకగ్రీవంగా ఎన్నికయిన. ఎండి.రియాజ్



గూడూరు మండలంలోని బొద్దుగొండ గ్రామ పరిధి లో కొల్లపురం ఆటో యూనియన్ ఎన్నిక ఏకగ్రీవంగా కొనసాగింది. ఆటో యూనియన్ ఎన్నికలు సభ్యులందరూ కలిసి ఏకగ్రీవంగా ఎండి.రియాజ్ ను కొల్లాపురం ఆటో యూనియన్ అధ్యక్షులు గా ఎన్నుకోవడం జరిగింది.ఆటో యూనియన్ ఎన్నికలలో భాగంగా సభ్యులందరూ నాపై ఉన్న నమ్మకాన్ని నేను నిలబెట్టుకుంటానని సమావేశం సందర్భంగా గ్రామస్తులకు తోడ్పాటు అందిస్తానని ఎండి.రహీం తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సలహా కార్యదర్శి, సభ్యులు, కలిసి ఆటో యూనియన్ ఎన్నికలలో పాల్గొనడం జరిగింది

# మునుగోడు నుండే బిజేపి పతనం

- దేశం నుండి బిజెపి తరిమి కొట్టడం టిఆర్ఎస్ తోనే సాధ్యం
- తెలంగాణ రాష్ట్రానికి,మునుగోడు కు మోడీ చేసిందేమీ లేదు
- బిజెపి కుట్ర తోనే మునుగోడు ఉప ఎన్నిక
- జేబులు నింపుతున్న కేసీఆర్ కావాలా జేబులకు చిల్లులు పెట్టే రాజగోపాల్ రెడ్డి కావాలో ప్రజలే తేల్చుకోవాలి
- మోడీ ఎజెంట్ అయిన రాజగోపాల్ రెడ్డిర్ ని తరిమి కొట్టే సమయం ఆసన్నమైంది
- మునుగోడు లో ఖాళీ అవుతున్న బిజెపి , కాంగ్రెస్ పార్టీలు
- నాంపల్లి మండలం యస్.లింగోటం గ్రామంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్



మునుగోడు నుండే బిజెపి పతనం ప్రారంభం అని టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.ఆదివారం మునుగోడు ఉప ఎన్నికల ప్రచారం సందర్భంగా నాంపల్లి మండలం యస్.లింగోటం గ్రామంలో ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పాల్గొని మాట్లాడుతూ..... పచ్చని పల్లెలలో మతాల పేరు తో చిచ్చు పెడుతున్న బిజెపి పార్టీ ని దేశం నుండి తరిమి కొట్టడం టీఆర్ఎస్ పార్టీ తోనే సాధ్యం అని ఆయన అన్నారు .మునుగోడు నియోజక వర్గానికి ఉప ఎన్నిక రావడం వెనుక ఉన్న కుట్ర ను ప్రజలు గుర్తించాలని కోరారు. మోడీ కోవర్ట్ గా 18 వేల కోట్లకు అమ్ముడు పోయిన రాజగోపాల్ రెడ్డి వల్లే ఉప ఎన్నిక వచ్చిందన్న వారు తెలంగాణ లో కేసీఆర్ చేపడుతున్న 24 గంటల కరెంట్, ఆసరా పెన్షన్ , మిషన్ కాకతీయ , మిషన్ భగీరద వంటి పథకాలకు నీతి ఆయోగ్ చెప్పినా ఒక్క రూపాయి ఇవ్వని మోడీ కీ 18 వేల కోట్ల తో రాజగోపాల్ రెడ్డి ని కొనుగోలు చేయడానికి మాత్రం పైసలు ఉన్నాయని ఆయన హెద్దేవా చేశారు. మునుగోడు నియోజకవర్గం లో ఫ్లోరోసిస్ నుండి ప్రజలకు విముక్తి కల్పించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ గారిదే అని అన్నారు. మునుగోడు ఎడారి లా మారుతుందని అంతకు ముందు పాలించిన కాంగ్రెస్ , బిజెపి లను సాక్షాత్తు ఐక్యరాజ్య సమితి, ప్రపంచ ఆరోగ్య సంస్థలు హెచ్చరించినా పట్టించుకున్న పాపన పోలేదని ఆయన విమర్శించారు.. ముఖ్యమంత్రి కేసీఆర్ ఉద్యమ సమయం లోనే కృష్ణా నీరు తీసుకురావాలని , ఆ నీటి తోనే ఫ్లోరైడ్ కు విముక్తి అని భావించి , ప్రభుత్వం వచ్చాక మునుగోడు ప్రజల ను ఫ్లోరోసిస్ నుండి విముక్తి కోసం ప్రవేశ పెట్టిన మిషన్ కాకతీయ, మిషన్ భగీరద పథకం ద్వారా ఇక్కడి నుండే కాక రాష్ట్రం నుండే శాశ్వతంగా ఫ్లోరైడ్ భూతాన్ని పారద్రోలిందని ఆయన అన్నారు. ఈ పథకాలకు సైతం మోడీ ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని వారు ఆరోపించారు.. మోడీ తన సొంత రాష్ట్రం తో పాటు తమ పాలనలో ఉన్న రాష్ట్ర ప్రజల నుండి తెలంగాణ తరహా రైతు బందు రైతు బీమా , కళ్యాణ లక్ష్మి, ఆసరా పెన్షన్ వంటి పథకాల కోసం అక్కడి ప్రజల నుండి వస్తున్న డిమాండ్ లు రోజు రోజు కు అధికమవ్వున్నయని, వాటిని చూసే తెలంగాణ రాష్ట్రం మన ముఖ్యమంత్రి కేసీఆర్ పై మోడీ కక్ష్య కట్టాడని ఆయన తీవ్ర స్థాయి లో విమర్శించారు. మోడీ సొంత రాష్ట్రం లో కూడా నేటికీ ఇస్తున్న పెన్షన్ నెలకు 600మాత్రమే అన్న వారు, నాలుగు ఎకరాలు ఉన్న రైతు నెలకు కడుతున్న కరెంట్ బిల్లు 4వేల రూపాయలు అని అన్నారు.. కరెంట్ బిల్లు లు చెల్లించలేక వేలాది మంది రైతులు తమ భూముల ను అమ్ముకుని అదే భూముల లో కూలీలుగా పని చేస్తున్న దౌర్భాగ్యపు పరిస్థితులు గుజరాత్ లో ఉన్నాయన్నారు. బిజెపి కి ఓటు వేస్తే అటువంటి పరిస్థితులు తెలంగాణ లో కూడా వస్తాయన్న వారు టీఆర్ఎస్ పార్టీ ,ముఖ్యమంత్రి కేసీఆర్ నే రాష్ట్రానికి శ్రీరామ రక్ష అన్నారు.ఈ కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

## ఆకలి చావులులేని దేశాన్ని నిర్మించడమే న్యూ ఇండియా పార్టీ లక్ష్యం.

- న్యూ ఇండియా పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ జనగామ తిరుపతి



మహబూబాబాద్ జిల్లా బయ్యారం... ఆకలితో ఉన్నవారికి ముందు అన్నం పెట్టు,ఆ తర్వాత వేదం చెప్పు అంటారు స్వామి వివేకానంద వారి మాటలే మాకు ఆదర్శం అని న్యూ ఇండియా పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ జనగామ తిరుపతి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.. ఈ మేరకు నేడు ప్రపంచ ఆహార దినోత్సవం సందర్భంగా ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రపంచ ఆహార దినోత్సవాన్ని ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం అక్టోబరు 16 తేదీన జరుపుకుంటారు అని 1945 సంవత్సరం అక్టోబరు 16 న ఐక్యరాజ్యసమితి ఆహార, వ్యవసాయక సంస్థను స్థాపించారు. దానికి గుర్తుగా అక్టోబరు 16 తేదీని ప్రపంచ ఆహార దినోత్సవంగా నిర్ణయించారు అని అయన పేర్కొన్నారు.

ఈ ప్రపంచ ఆహార దినోత్సవ కార్యక్రమాన్ని మొదటిసారి 1981 లో జరుపుకున్నారు అని అప్పటి నుంచి ప్రతి సంవత్సరం ఈ రోజున ఆహార భద్రతకు సంబంధించిన ఒక్కో సందేశాన్నిస్తున్నారు అని తెలిపారు . భారతదేశంలో, ఆహార భద్రత లేక చాలా మంది పౌరులు ఆకలితో అలమటిస్తున్నారు అని 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న స్వతంత్ర భారతం లో నేటికి కూడ ఒక పూట పిడికెడు మెతుకులు దొరకని దౌర్భాగ్య స్థితిలో ఉన్నామని జనగామ తిరుపతి ఆ ప్రకటనలో ఆవేదన వ్యక్తంచేశారు.

2022 లో కూడా ఇంకా కొనసాగుతున్న కోవిడ్ మహమ్మారి సంఘర్షణలు, గ్లోబల్ వార్మింగ్, పెరుగుతున్న ధరలు మరియు ఆగని అంతర్జాతీయ ఉద్రిక్తతలు ప్రపంచ ఆహార భద్రతపై ప్రభావం చూపుతున్నాయి అని జనగామ తిరుపతి వెల్లడించారు.

ఆకలి చావులను రూపు మాపి ప్రతి ఒక్కరికీ, ప్రతిచోటా తగినంత పోషకమైన ఆహారాన్ని క్రమం తప్పకుండా లభించే స్థిరమైన దేశాన్ని నిర్మించడమే న్యూ ఇండియా పార్టీ ధ్యేయం అని ఈ సందర్భంగా ఆ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ జనగామ తిరుపతి అన్నారు.

## విగ్రహా ప్రతిష్టాపనకు విరాళం అందజేత



తొర్రూర్ పట్టణ కేంద్రానికి చెందిన కిన్నెర బృందావనం వారి కుమారులు కిన్నెర వెంకటేష్, కిన్నెర తిరుపతి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో లక్ష్మి సరస్వతి గాయత్రి అమ్మవారి గుడిలో నూతన ఆంజనేయస్వామి విగ్రహం, ప్రవేశ ముఖద్వారం కోసం విరాళం అందజేశారు.ఈ మేరకు ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్టాపనకు, ప్రవేశ ముఖద్వారం కోసం ?55000/యాభై ఐదువేల రూపాయల విరాళాన్ని కమిటీ గుడి ధర్మ కర్త బొనగిరి నరసింహులకు అందజేశారు.ఈసందర్భంగా కమిటీ సభ్యులు విగ్రహ ప్రతిష్ఠ దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు.అనంతరం కిన్నెర వెంకటేష్ మాట్లాడుతూ...తన తండ్రి కీర్తిశేషులు కిన్నెర అబ్బులు కృష్ణ జ్ఞాపకార్థంగా విగ్రహ ప్రతిష్టాపనకు నగదు అందిచండం అదృష్టం గా భావిస్తున్నట్లు తెలిపారు. గాయత్రి అమ్మ వారి ఆశీస్సులతో ప్రజలందరికీ శుభం జరగాలని కోరుకుంటున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో తనుష్, పవన్ కృష్ణ,నితిన్ కృష్ణ, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రజాసమస్యలపై ప్రజాక్షేత్రంలోనే తేల్చుకుంటాం

**-బహుజన్ ముక్తి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అంసోల్ లక్ష్మణ్**

పాలకుర్తి నియోజకవర్గంలో అధికార పార్టీతో ప్రజా సమస్యలను ప్రజాక్షేత్రంలోని తేల్చుకుంటామని బహుజన్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అంసోల్ లక్ష్మణ్ డిమాండ్ చేశారు. తొర్రూరు డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనంలో సమావేశం నిర్వహించారు. అనంతరం మ్యానిఫెస్టోకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో అధికార పక్షానికి ప్రజల ప్రత్యామ్నాయం బీఎంపీ పార్టీ మాత్రమే అని,బహుజనులు అంత బీఎంపీ తో కలిసి పార్టీ బలోపేతంచేయాలని,వ్యవస్థ మార్పు కోసం కార్యకర్తలు నిరంతరం పనిచేస్తున్నారని,ప్రజల్లో చైతన్యం తేవడానికి అహర్నిశలు పనిచేస్తున్నామని,స్థానిక ప్రజాసమస్యలపై బీఎంపీ క్షేత్రస్థాయిలో పోరాటానికి సిద్ధంగా ఉందని, అలాగే బీసీ,ఎస్సి,ఎస్టి, మైనార్టీ ల పక్షాన ప్రభుత్వాన్ని నిలదీస్తుందని తెలిపారు. బహుజనుల హక్కులు,అధికారుల కోసం బీఎంపీ రాబోవు ఎన్నికల్లో పోటీ చేస్తుందని,నియోజకవర్గ ప్రజలకు బీఎంపీ నిఖార్సయిన గొంతుక అవుతుందని,వచ్చే ఎన్నికల్లో మతోన్మాద బీజేపీని, ప్రజావ్యతిరేక తెరాసను ఇంటికి పంపాలని తెలిపారు. కార్యక్రమంలో బీఎంపి నియోజకవర్గ ఇంచార్జ డాక్టర్ నరేందర్ పవార్,ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్ జాటోత్ బాలు నాయక్, ముక్తి మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్,బీఎంపి రాష్ట్ర ఇంచార్జ్ రవీంద్ర మాలి,ఎల్ హెచ్ పిఎస్ జిల్లా నాయకులు ధారావత్ భీమా నాయక్,బహుజన పార్టీ బందు వెంకన్న,కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## డోర్నకల్ నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా ధరావత్ మోహన్





TELANGANA PRADESH CONGRESS COMMITTEE
SOCIAL MEDIA DEPARTMENT

15/10/2022

NAVEEN PETTEM
State Coordinator
TPCC Social Media Department

The TPCC Social Media Chairman has approved the appointments of Assembly Coordinators and Co-coordinators for Social Media Department as follows with immediate effect.

| ASSEMBLY | COORDINATOR | CO-COORDINATOR |
|---|---|---|
| DUBBAK | RAJI REDDY USHAGYAGARI | RAMESH GAJULA |
| CHOPPADANDI | AJAY AKKULA | BASKAR ANKAM |
| SHERLINGAMPALLE | KAVI RAJU | SRI HARI GOUD DURGAM |
| QUTHBULLAPUR | KIRAN RAO MAITHRI | VARDHAN KUMAR B |
| SHADNAGAR | ASHOK KUMAR G | SRIKANTH REDDY K |
| JADCHERLA | KAJA PASHA | ANIK KUMMAR GINNELA |
| KOLLAPUR | RAJESH YADAV M | RAMASWAMY M |
| DEVARKONDA | BALA SWAMY NARRA | RAVI KUMAR RAMANVATH |
| NAGARJUNA SAGAR | ABHISHEK AYYANKI | SANDEEP REDDY A |
| SURYAPET | RAMESH P | RAGHU GOUNI |
| WARDHANAPET | TIRUPATHI PUTTA | RAJESH RENNKUNTLA |
| BHUPALPALLY | KARTHIK | NAVEEN SALADI |
| DORNAKAL | MOHAN NAIK DHARAVTH | SUDHAKAR ESLAVATH |
| MAHABUBABAD | LITESH | AJMEERA BHARATH NAIK |
| MANTHINI | RAJU PENDAYALA | NAGARAJU NASPOORI |

ROOM NO 29, 30. FIRST FLOOR GANDHI BHAVAN, NAMPALLY, HYDERABAD, TELANGANA 500001

కాంగ్రెస్ పార్టీ డోర్నకల్ నియోజకవర్గం కోఆర్డినేటర్ గా డోర్నకల్ మండలం మోదుగడ్డ తండా గ్రామానికి చెందిన ధారావత్ మోహన్ నాయక్, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మోహన్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ రైతు డిక్లరేషన్ ను పార్టీ కార్యక్రమాలను సోషల్ మీడియా ద్వారా ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేస్తూ పార్టీ ని బలోపేతం చేయడమే లక్ష్యంగా పని చేస్తానన్నారు.తనపై నమ్మకంతో నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా ఎంపిక చేసినందుకు మాజీ కేంద్రమంత్రి పోరిక బలరాంనాయక్, జిల్లా నాయకులు వెన్నం శ్రీకాంత్ రెడ్డి, జిల్లా సీనియర్ నాయకులు కొండపల్లి రఘురామ్ రెడ్డి, డోర్నకల్ నియోజకవర్గ బాధ్యులు పీసీసీ సభ్యులు మాలోత్ నెహ్రూ నాయక్,రాష్ట్ర సోషల్ మీడియా కోఆర్డినేటర్ నవీన్, సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి అంబాల శివకుమార్,కు కృతజ్ఞతలు తెలిపారు

## ప్రశాంతంగా ముగిసిన టిఎస్ పి ఎస్సీ గ్రూపు వన్ పరీక్షలు

**పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ శశాంక ఆలస్యంగా వచ్చిన అభ్యర్థికి చుక్కెదురు**





రాష్ట్రవ్యాప్తంగా ఆదివారం రోజు టిఎస్ పి ఎస్సీ గ్రూపు వన్ పరీక్షలు జరిగాయి పట్టణంలో 2 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తొర్రూర్ పరీక్ష కేంద్రాల పర్యవేక్షకులు తాసిల్దార్ వేమిరెడ్డి రాఘవరెడ్డి తెలిపారు . కాగా యొక్క పరీక్ష కేంద్రాలను జిల్లా కలెక్టర్ విచ్చేసి సందర్శించారు సమత డిగ్రీ కళాశాల పరీక్షా కేంద్రం వద్ద అభ్యర్థుల ప్రవేశ సమయము ఉదయం గం 10.15 ని లు కాగా మరిపెడ కు చెందిన అభ్యర్థి 3 ని లు ఆలస్యంగా రావడంతో అనుమతికి నిరాకరించారు దీంతో అభ్యర్థి నిరాశకు గురై వెనుతిరిగాడు. కాగా ఈ పరీక్షలకు చంటి పిల్లలతో విచ్చేసిన మహిళలు పోలీస్ శాఖలు పనిచేసిన వారు కూడా గ్రూప్ వన్ పరీక్షలు అయ్యారు సమత డిగ్రీ కళాశాల కేంద్రం లో 540 కు గాను 410 మంది అభ్యర్థులు, సాయి రామ్ కళాశాల లో 294 కు గాను 230 మంది అభ్యర్థులు హాజరయ్యారు అని తాసిల్దార్ రాఘవరెడ్డి తెలిపారు ఈ యొక్క పరీక్షలను జిల్లా కలెక్టర్ శశాంక, ఆర్డిఓ రమేష్, ఒక లైజెనింగ్ ఆఫీసర్,ఇద్దరు చీఫ్ సూపరేండెంట్ లు, ఇద్దరు సహాయ లైజెనింగ్ ఆఫీసర్ లు పరీక్ష నిర్వహించినారు. మహబూబాబా ద్ డిఎస్పి డి.రమణబాబు సి ఐ వై సత్యనారాయణ , దంతాలపల్లి ఎస్సై జగదీష్, ఎస్సై జితేందర్ మరియు రెవెన్యూ ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు

## ఉపాధ్యాయుల బదిలీ లు పదోన్నతులు చేపట్టాలి తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం- (టి.పి.యు.ఎస్)

తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం పెద్దవంగర మండల కమిటీని ఏకగ్రీవం గా ఎన్నుకోవడం జరిగింది.జిల్లా అధ్యక్షురాలు జిల్లా వాణిదేవి,ప్రధాన కార్యదర్శి జంజిరాల.నాగరాజు ఆధ్వర్యం లో ఏకగ్రీవం గా ఎన్నుకోవడం జరిగింది.అధ్యక్షులు గా దండుగుడి.సురేష్,ప్రధాన కార్యదర్శి గా కోడూరు.మధుసూదన్, కోశాధికారి గా కన్నబోయిన. రమేష్,ఉపాధ్యక్షులు గా రావుల.బుచ్చయ్య,మహిళ ఉపాధ్యక్షురాలు గా పబ్బోజు. ప్రతిభ,కార్యదర్శి గా గోనె రమేష్,కార్యవర్గ సభ్యులు గా ఆకోజు.రంజిత్కుమార్, వేముల.అంబభవాని లను ఎన్నుకోవడం జరిగింది.సందర్భం గా జిల్లా అధ్యక్షురాలు జిల్లా వాణీదేవి మాట్లాడుతూ ఉపాధ్యాయుల కు బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని,ఉన్నత పాఠశాల లో విద్య వాలంటీర్లను,నియమించాలని.అదే విధంగా పాఠశాల లో స్కావెంజర్ల నియామకం చేపట్టాలని మరియు అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయ సమస్యలన్నిం టిని పరిష్కరించాలని కోరారు.

## అటవీ సంరక్షణ నియమాలను వ్యతిరేకిస్తూ సదస్సు.

- 29వ రోజున పాకాల కొత్తగూడం లో జరిగే సదస్సు.
- 40 కోట్ల ప్రజల ఆస్తులను, భూములను కోల్పోతున్నారు.




గూడూరు మండలంలోని జగన్నాయకుల గూడెంలోని అఖిల భారత రైతు కూలీ సంఘం మహబూబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 29 న అటవీ సంరక్షణ నియమాలను వ్యతిరేకిస్తూ పాకాల,కొత్తగూడ మండల సెంటర్లో జరిగే సదస్సును విజయవంతం చేయాలని కోరుతూ ప్రచారాన్ని నిర్వహిస్తున్న అఖిల భారత రైతు కూలీ సంఘం గూడూరు మండల కార్యదర్శి టేకుమట్ల.శ్రీను మాట్లాడుతూ ప్రజల ఆస్తులను,భూములను లాక్కోవడానికి ప్రధానమంత్రి రైతుకు వ్యతిరేకంగా చట్టాలను రూపొందించి ప్రతి ఒక్కరి ఆస్తులను కొల్లగొట్టడానికి ఈ చట్టాలను రూపొందించడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పడిగా.శ్రీను, దొంతోజు.ఉపేందర్ జనార్ధన్, లక్ష్మక్క,స్వరూప, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సేవే నా లక్ష్యం ఓనస్ ఆసుపత్రి ఎండి డాక్టర్ బాలరాజ్ నాయుడు




ప్రజలకు మంచి వైద్యం అందించి సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఆసుపత్రులు నిర్వహిస్తే ఆ వైద్యులకు మంచి గుర్తింపు ఉంటుందని రాష్ట్ర ఆర్థిక శాఖ వైద్య శాఖ మంత్రి హరీష్ రావు అన్నారు. హైబీజ్ సమస్త ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించిన సర్వేలో ఉత్తమ ఆర్థోపెటిక్ డాక్టర్ గా ఎంపికైన చంపపేట్ ప్రధాన రహదారి పై ఉన్న ఓనస్ ఆసుపత్రి ఎండి డాక్టర్ బాలరాజ్ నాయుడు ను హెచ్ ఐ సి సి నోవాటెల్ లో మంత్రి హరీష్ రావు ,మాజీ క్రికెటర్ కపిల్ దేవ్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలరాజ్ నాయుడు మాట్లాడుతూ తాను నిర్వహిస్తున్న వైద్య సేవలను గుర్తించి ఉత్తమ అవార్డు గ్రహీతగా నిర్ణయించడం చాలా సంతోషంగా ఉందన్నారు. గతంలో మూడు అవార్డులను అందుకున్నట్లు ఆయన తెలిపారు. తనకు వస్తున్న అవార్డులతో రోజు రోజుకు మరింత బాధ్యత పెరుగుతుందన్నారు .గత నాలుగున్నర సంవత్సరాలుగా ఆర్థోపెడిక్ ఆసుపత్రి ఏర్పాటు చేసి వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. అవార్డు గ్రహీతగా ఎంపికైన సందర్భంగా వివిధ ప్రాంతాల వైద్యులు బాలరాజ్ నాయుడు ను శాలువలతో సన్మానించారు

Edited, Printed, Published & Owned by Sri N.C. Shekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :N.C.Shekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com